COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : జూలై 4, 2017.**

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

# ఇంటిపన్ను పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

గ్రామ పంచాయతీల్లో క్రమబద్దీకరణ పేరుతో ఇంటిపన్ను పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా గ్రామ పంచాయతీల్లో పన్నులు వసూలు చేయడం ప్రారంభించింది. 2014-15లో రూ. 225 కోట్లు ఉన్న ఇంటిపన్ను వసూళ్ళు 2016-17కి రూ. 538 కోట్లకు పెరిగింది. ఈ ఏడాదిలో పంచాయతీలు వెయ్యికోట్ల ఆదాయాన్ని టార్గెట్‌గా నిర్దేశించినట్లు ఆ శాఖ మంత్రి వెల్లడించారు. దానికనుగుణంగానే జిల్లా కలెక్టర్లు ఇంటిపన్ను పెంపునకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతేడాది నూతన విధానం అమలు చేసిన కృష్ణా జిల్లాలో పూరిళ్ళకు సైతం అధిక మొత్తంలో పన్నులు వసూలు చేశారు. ఉంగుటూరు మండలం వెన్నూతన గ్రామంలో ఎస్.కె.యం. సలీమ్ పూరింటికి గతంలో రూ. 60లు ఉంటే 2016లో దాన్ని రూ.285లకు పెంచారు. ఎలుకపాడు గ్రామంలో పొలిమెట్ల శ్రీధర్ ఇంటిపన్ను రూ.360లు నుండి రూ.1100లకు పెరిగింది. ఇప్పుడు రాష్ట్రవ్యాపితంగా ఇదే పద్ధతిని అమలుచేయాలని చూస్తున్నారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఇంటిపన్నుభారం దాదాపు మూడు రెట్లు పెరుగుతుంది. ఇది గ్రామీణ ప్రజలు మోయలేని భారం. గ్రామీణ పేదలపై భారాలుమోపే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి